ANDHRA BHOOMI Regd. No. H/SD-6.
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

ఉదయం *

Largest Circulated Telugu Daily Published from the Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాజువల్ 249 సెం.మీ. వరకు సెం.మీ.	18	4-40
కంట్రాక్టు 250 సెం.మీ.	12 నెలలకు	3-30
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు		5-50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం.మీ.		4-40
స్టాండర్డ్ క్యాజువల్		33-00
కంట్రాక్టు 120 స్టాండర్డ్ 12 నెలలు		27-50

(సర్‌చార్జి 20% అదనం)
వివరాలకు :— అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	7-50	8-10	8-70
మూడు నెలలకు	22-50	24-30	26-10
అర్ధ సంవత్సరానికి	45-00	48-60	52-20
సంవత్సరానికి	90-00	97-20	104-40

వివరాలకు:— సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" 36, సరోజినీదేవి రోడ్, సికిందరాబాద్-3, ఆం.ప్ర.

సంపుటి: 16 సంచిక 245 * సికిందరాబాద్ 8-6-1976 మంగళవారం * 6 పేజీలు 25 పైసలు

సహకార సంస్థలకు పట్టణ ప్రాంత స్థలాలపరిమితినుండి మినహాయింపు

లావాదేవీలకు వీలైనంత త్వరగా అనుమతి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ ఆదేశం

న్యూఢిల్లి, జూన్ 7 (పిటిఐ)

పట్టణ ప్రాంత భూస్థలాల పరిమితి చట్టంనుండి సహకార సంఘాలను మినహాయిస్తున్నట్లు నేడు ప్రకటించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, స్థానిక సంస్థలకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేరుగాగాని, ఆ ప్రభుత్వాలు చేసిన చట్ట ప్రకారంగాని నెలకొలిపే కార్పొరేషన్లకు, కంపెనీల చట్టం (1956) లోని 617వ సెక్షన్ ప్రకారం ఏర్పడిన ప్రభుత్వ కంపెనీలకు పట్టణప్రాంత భూస్థలాల పరిమితికి మించి భూమి ఉండవచ్చునని కూడా ప్రకటించారు.

పరిమితి చట్టంలోని 19 వ సెక్షన్‌లో ఒకటవ సబ్‌సెక్షన్ ప్రకారం ఇందుకు వీలున్నట్లు తెలియజేసారు.

పై ప్రభుత్వాలు, సంస్థలే కాక ఈ కింది సంస్థలకుకూడా పరిమితికి మించి స్థలాలు ఉండవచ్చునని సూచించారు.

సహకారసంస్థలు, కేంద్రాలు, బ్యాంకులు భారతీయ పారిశ్రామిక ఆర్థిక కార్పొరేషన్, జీవితబీమా సంస్థ, యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా, భారతీయ పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు, భారతీయ పారిశ్రామిక పెట్టుబడులు, రుణాల కార్పొరేషన్, పారిశ్రామిక పునర్నిర్మాణ వ్యవహారాల కార్పొరేషన్, మొదలైన ఆర్థిక సంస్థలు, అన్ని రకాల సహకార సంఘాలు ఈ జాబితాలో ఉన్నాయి. భూమి తనిఖీ బ్యాంకులు, సహకార గృహనిర్మాణ సంఘాలు, సహకార చట్టం క్రింద రిజిస్టరయిన ఇతర సంఘాలు, ఒకవేళ రిజిస్ట్రేషన్ తతంగం ఇంకా పూర్తికానప్పటికీ రిజిస్టర్ అయినట్లుగా పరిగణనకు వచ్చే సంఘాలన్నిటికీ ఇది వర్తిస్తుంది.

అయితే స్థలాల అమ్మకం, తనఖా, లీజు మొదలైన విషయాల్లో పరిమితిచట్టం లోని 27వ సెక్షన్ నుండి మినహాయింపు ఉండదని స్పష్టంచేసారు. ఆ సంస్థలు ఇందుకు మొదట అధికారుల అనుమతి తీసుకోవలసి ఉంటుంది.

ఈ అనుమతి సాధ్యమైనంత త్వరగా ఇవ్వాలని, ఆదేవిధంగా ఆ సంస్థలకు స్థలం బదిలీచేయటానికి వంటిందించికూడా త్వరగా అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది.

కర్ణాటక విధాన పరిషత్ ఎన్నికలో కాంగ్రెస్ విజయం

బెంగుళూరు జూన్ 7 (సమాచార్)

కర్ణాటక రాష్ట్ర విధాన పరిషత్‌లో స్థానిక సంస్థల నియోజక వర్గాల నుండి ఏడు స్థానాలకు జరిగిన ద్వైవార్షిక ఎన్నికల్లో మొత్తం ఏడు స్థానాలు కాంగ్రెస్‌కే లభించాయి.

వీటిలో ఆరు స్థానాలు ఇదివరలో సంస్థా కాంగ్రెస్ సభ్యులకు చెందినవి.

ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ చైర్మన్‌గా నారాయణరావు

హైదరాబాద్, జూన్ 7 (సమాచార్)

పారిశ్రామిక వివాదాల ట్రిబ్యునల్, హైదరాబాద్, అధ్యక్షులుగా శ్రీ కె. పి. నారాయణరావును రాష్ట్ర గవర్నర్ నియమించారు.

రైల్వేల సహాయమంత్రి శ్రీ మహమ్మద్ షఫీఖురేషీ సికిందరాబాదుస్టేషన్‌లో అధునిక సౌకర్యాలతో నిర్మించిన సెకండ్‌కాస్ బుకింగ్ ఆఫీసును ఈ నెల 7న ప్రారంభోత్సవం చేస్తున్నదృశ్యం. దక్షిణమధ్యరైల్వే జనరల్ మేనేజర్ శ్రీ కె.యస్. రాజన్ డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ గుప్టన్‌రాయ్‌లను కూడా ఈ చిత్రంలో చూడవచ్చు.

రాష్ట్ర గవర్నర్‌గా బండారే: తమిళనాడుకు సుఖాడియా

న్యూఢిల్లి, జూన్ 7 (సమాచార్)

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ మోహన్ లాల్ సుఖాడియాను శ్రీ కె. కె. షా స్థానే తమిళనాడు గవర్నరుగా నియమించారు.

బీహార్ గవర్నరు శ్రీ ఆర్. డి. బండారేను శ్రీసుఖాడియా స్థానంలో నియమిస్తున్నట్లు రాష్ట్రపతి భవనంనుండి నేటి రాత్రి వెలువడిన ఒక ప్రకటనలో తెలియజేసారు.

హర్యానా అడ్వొకేట్ జనరల్ శ్రీ జగన్నాథ్‌కౌశల్ బీహార్ కొత్త గవర్నరుగా పదవీబాధ్యతలను స్వీకరిస్తారు.

విశాఖజిలాలో గిరిజనాభివృద్ధికి మరి 70 లక్షలు

విశాఖపట్టణం, జూన్ 7 (సమాచార్)

విశాఖపట్టణంలో గిరిజనుల అభివృద్ధికి బడ్జెటులో కేటాయించినదానికంటే అదనంగా 70 లక్షల రూపాయలను కేటాయించినట్లు సాంఘిక సంక్షేమమంత్రి శ్రీ బాట్టం శ్రీరామమూర్తి మొన్న ఇక్కడ చెప్పారు.

ఆశ్రమ పాఠశాలలు, చిన్నతరహా పిటి పనులు కల్పన, వసతిసంవర్ధనవంటి అనేక పథకాల అమలుకు ఈ డబ్బాన్ని వెచ్చించడం జరుగుతుందని మంత్రి చెప్పారు.

ఈ 70 లక్షల రూపాయలలో 73 లక్షల పిపేల రూపాయలను ఆశ్రమ పాఠశాలల అభివృద్ధికి బట్వాడాచేయడం జరుగుతుందని, 33 ఆశ్రమ పాఠశాలలను అభివృద్ధిచేసే కార్యక్రమాన్ని ఇదివరకే చేపట్టడం జరిగిందని అన్నారు.

నేడు ప్రధాని మాస్కో ప్రయాణం

న్యూఢిల్లి, జూన్ 7 (సమాచార్)

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రష్యాలో ఆరు రోజుల పర్యటన కార్యక్రమంలో రేపు ఉదయం మాస్కో నేడు తున్నారు.

భారత-రష్యా పరస్పర సంబంధాలను గురించి, అంతర్జాతీయ రాజకీయ ఆర్థిక పరిస్థితిని గురించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రష్యా నాయకులతో చర్చిస్తారు.

ప్రధానితోబాటు రష్యా వెడుతున్న 16 మంది బృందంలో మరో విదేశాంగ మంత్రి శ్రీ వై.బి. చవాన్, ఉన్నతాధికారులు ఉన్నారు.

ప్రధాని రెండవ కొమారుడు శ్రీ రాజీవ్‌గాంధీ, ఆయన పిల్లలు కూడా ప్రధానితో బాటు రష్యా వెడుతున్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మూడు రోజులపాటు మాస్కోలో ఉండి రష్యా కమ్యూనిస్టు పార్టీ అధినేత బ్రెజ్నేవ్‌నూ ఇతర నాయకులతోనూ చర్చలు జరుపుతారు. తర్వాత ఆర్మీనియా రిపబ్లిక్ పర్యటిస్తారు.

ప్రధాని గౌరవార్థం మాస్కోలో జరిగే విందు కార్యక్రమ ఉపన్యాసాలను రేపు రాత్రి 11.30 గంటలకు ఆకాశవాణి అన్ని కేంద్రాలు ప్రసారంచేస్తాయి.

గురువారంనాడు మాస్కోలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి జరిగే పౌర సన్మానం విశేషాలను, ఉపన్యాసాలను ఆ రోజు రాత్రి 8-30 గంటలకు ఆకాశవాణి అన్ని కేంద్రాలు ప్రసారం చేస్తాయి.

రిటైరైన రైల్వే సిబ్బందికి నివేశన స్థలాల కేటాయింపు

మంత్రి మహమ్మద్ షఫీఖురేషీ హామీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
సికిందరాబాదు, జూన్ 7

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటించిన అత్యవసర పరిస్థితి పేద ప్రజల ఆర్థికాభివృద్ధికి కృషిచేసేట్లుగా దేశంలో గొప్ప మార్పును తెచ్చిందని రైల్వేల సహాయ మంత్రి శ్రీ మహమ్మద్‌షఫీ ఖురేషీ నేడిక్కడ అన్నారు.

ప్రజలకు తిండి గృహపతి వైద్య సౌకర్యాలు కల్పించలేని ప్రభుత్వం కొనసాగే హక్కును కోల్పోతుందని ఆయన అన్నారు.

దక్షిణ మధ్యరైల్వే సిబ్బంది సంఘం ఆధ్వర్యంలో నేటి సాయంత్రం లాలాగూడలోని రైల్వే ఇన్‌స్టిట్యూట్ వద్ద జరిగిన బహిరంగ సభలో శ్రీ ఖురేషీ ప్రసంగిస్తూ పై వివరాలు చెప్పారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎమ్. ఎమ్. హాషిం సభకు అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ రైల్వే సిబ్బంది సంఘం సభ్యులందరూ ప్రధాని ప్రకటించిన 20 సూత్రాల పథకం అమలుకై రక్తాన్ని ధారపోయడానికైన సిద్ధంగా ఉన్నారని అన్నారు.

రిటైర్ అయిన రైల్వే సిబ్బంది పిల్లలకు ఉద్యోగాలు, విద్యా సౌకర్యాలు కల్పించాలని, గృహవసతి కల్పించాలని శ్రీ హాషిం విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య ఈ సభలో ప్రసంగిస్తూ అత్యవసరపరిస్థితి ప్రకటన అనంతరం రైల్వే సిబ్బందిలో క్రమశిక్షణ పెరిగిందనీ రైళ్ల రాకపోకలుకూడా ఖచ్చితంగా నిర్ణీత సమయాలలో జరుగుతున్నాయనీ సిబ్బంది పని సామర్థ్యంకూడా పెరిగిందనీ అన్నారు.

బోటీ సిబ్బంది సంఘాలవల్ల ఘర్షణ మాత్రమే పెరుగుతుందని అందువల్లవాటి కాను సమర్థించబడాలనని ఆయనఅన్నారు.

యాజమాన్యంలో కార్మికప్రాతినిధ్యాన్ని తాను సమర్థిస్తున్నానని ఆయన చెప్పారు.

నడికూడి-బీబీనగరు రైలు మార్గ నిర్మాణం త్వరలో చేపట్టాలనీ శ్రీఅంజయ్య రైల్వేమంత్రికి విజ్ఞప్తి చేశారు.

అత్యవసరపరిస్థితిప్రకటన అనంతరం రైల్వే సిబ్బంది పని సామర్థ్యం పెరిగినందుకు మంత్రి శ్రీ ఖురేషీ అభినందనలు తెలియజేసారు.

రిటైరైన రైల్వేసిబ్బందికి సహకార పద్ధతిలో గృహాల నిర్మాణానికి రైల్వేల అధీనంలోని భూస్థలాలను కేటాయించడం జరుగుతుందని మంత్రి శ్రీ ఖురేషీ హామీ ఇచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వంకూడా ఈవిషయంలో

(మిగతా 2వ పేజీలో)

సమర్థత చూపిన ఆర్. టి. సి. డ్రైవరుకు బహుమతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 7

మెహదీపట్నం ఆర్. టి. సి. డిపోకు చెందిన ఆరుగురు డ్రైవర్లకు పనిలో సామర్థ్యం చూపినందుకు డిపో మేనేజర్ శ్రీ సి. సూర్యనారాయణ నేడు నగదు బహుమతులు అందజేసారు.

వారు బాగా డ్రైవ్ చేయడమేకాక, ఆయిలును అనుకున్నదానికన్నా ఎక్కువ దూరం వచ్చేటట్లు పద్ధతిగా వారాడు.

వారిలో శ్రీయుతులు డి.కె. రాజు, ఎస్. రఫీక్ ఉద్దీన్‌లకు మొదటి బహుమతి చెరివంద, వి.బి.ఎస్. రావు అబ్బాస్‌లకు రెండవ బహుమతి చెరి 75, క్రమముద్దీన్, మొహమ్మద్ ఉస్మాన్‌లకు మూడవ బహుమతి చెరి 50 రూపాయలు లభించాయి. ఈ బహుమతులు మార్చి, ఏప్రిల్ నెలలకు సంబంధించినవి.

సిబ్బందిని ప్రోత్సహించి పనిపామర్థ్యం పెంచడానికి, నిర్వహణా వ్యయాన్ని తగ్గించడానికి కార్పొరేషన్ ప్రవేశపెట్టిన పథకాల్లో ఇదొకటని శ్రీ సూర్యనారాయణ అన్నారు.

మధ్యప్రదేశ్ మాజీ మంత్రి జైన్ మృతి

భోపాల్ జూన్ 7 (సమాచార్)

సంస్థానాల విలీనీకరణ సమయంలో మధ్యభారత ముఖ్యమంత్రిగా ఉన్న తఖ్ మల్ జైన్ నేడిక్కడ మృతి చెందారు

ఆయన వయస్సు 82 సంవత్సరాలు ఆయన భార్య ఆరు నెలల క్రిందట మరణించారు. ఆయనకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

శ్రీ జైన్ కొంతకాలం ఎ.ఐ.సి.సి ప్రధానకార్యదర్శిగా కూడా పనిచేశారు

మధ్యప్రదేశ్ శుక్లా కట్జు మంత్రి వర్గాలలో శ్రీ జైన్ మంత్రి కూడా ఉన్నారు.

లంచం తీసుకున్న వ్యవసాయ శాఖ అధికారి అరెస్టు

హైదరాబాదు, జూన్ 7

అనంతపురంజిల్లా హిందూపూర్‌లోని వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ కె. జె. ఆదినారాయణయ్య ఈ నెల 5న ఒక ఎరువుల వర్తకుని నుండి 150 రూపాయలు లంచం తీసుకుంటుండగా ఆంటీనీతి నిరోధక శాఖ అధికారులు ఆయనను అరెస్టు చేశారు.

వికారాబాద్‌లో చక్కెర స్వాధీనం

వికారాబాదు, జూన్ 7

రిక్షాలో ఒక ప్రయివేటు గృహంవరకు తెచ్చిన నాలుగు బస్తాల చక్కెరను స్థానిక పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు.

సామ్యవాద పార్టీ కార్యదర్శి శ్రీ దేవరాజ్, జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎ. రామచంద్రరావు సంయుక్తంగా, స్థానిక సహకార మార్కెటింగ్ సొసైటికి కేటాయించే చక్కెర దుర్వినియోగ మవుతున్నదని జిల్లా కలెక్టర్‌కు పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఈ వ్యవహారంపై దర్యాప్తు జరిపించాలని వారు కోరారు. పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

కార్మిక సంఘాలకు బొగ్గుగనులపై తనిఖీచేసే హక్కు

ఐ. ఎల్. ఓ. సిఫార్సు

న్యూఢిల్లి, జూన్ 7 (సమాచార్)

బొగ్గుగనులలో భద్రత, ఆరోగ్యపరిస్థితులు క్షీణించడం ఉన్నదీలేనిదీ చూడడానికి గనులను తనిఖీచేసే హక్కు కార్మిక సంఘాలకు ఉండాలనీ అంతర్జాతీయకార్మిక సంస్థకుచెందినబొగ్గుగనులకమిటీ సూచించింది.

బొగ్గుగనులలో భద్రత, ఆరోగ్యపరిస్థితులపై నియమించిన ఉపసంఘం తన నివేదికలో పై సూచన చేసింది.

వాతావరణం

నగరంలో నేడు రికార్డయిన గరిష్ట ఉష్ణోగ్రత 35 డిగ్రీల సెంటిగ్రేడ్, కనిష్ట ఉష్ణోగ్రత 23 డిగ్రీల సెంటిగ్రేడ్. గాలిలో తేమ 88 శాతం వర్షపాతం పాయింట్ 6 మిల్లీమీటర్లు, మంగళవారం పాయంత్రంగాని, రాత్రి పొద్దుపోక ముందుగాని ఒకటి రెండు జల్లులుపడవచ్చు వగటి ఉష్ణోగ్రతలో పెద్ద మార్పుండదు.

రామకృష్ణా సినీస్టూడియో ప్రారంభోత్సవం

మద్రాసులోని మిగతావారురాష్ట్రంగురించి ఆలోచించాలని ముఖ్యమంత్రి సలహా

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 7

నగరంలో ముషీరాబాద్ చౌరస్తాలో శ్రీ ఎన్.టి. రామారావు నిర్మించిన రామకృష్ణా సినీ స్టూడియోస్‌కు సుప్రసిద్ధ దర్శకనిర్మాత శ్రీ యల్. వి. ప్రసాద్ నేటి ఉదయం ప్రారంభోత్సవం చేసారు.

సభకు అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈ సందర్భంలో ప్రసంగిస్తూ ఇది చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. తెలుగుసినిమాను తెలుగుదేశపు రప్పించాలనే ప్రయత్నం సగం ఫలించినదని. మద్రాస్‌లోఉన్న మిగతావారు కూడా స్వరాష్ట్రం గురించి కాస్త ఆలోచించాలని అన్నారు. ముఖ్యంగా శ్రీ యల్. వి. ప్రసాద్, శ్రీ నాగిరెడ్డి గురించి ప్రస్తావిస్తూ అక్కడ ఎస్టాబ్లిష్ అయి ఉన్నారు గనుక ఒకేసారి రావాలంటే కష్టం అయినా స్వరాష్ట్రంగురించి ఆలోచించాలనిఅన్నారు రాష్ట్రంలో చిత్ర పరిశ్రమకు ప్రభుత్వం సంపూర్ణమైన సహకారమిచ్చి, ప్రోత్సహిస్తుందన్నారు. అందుకుముందు శ్రీ ఎం. జి. రామచంద్రన్ తమ ప్రసంగ సమయంలో చేసినసూచన గురించిప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి రాష్ట్రప్రభుత్వం పరిశ్రమను ప్రోత్సహిస్తుందని మద్రాసులో డి.ఎం.కె ప్రభుత్వం చేసినట్టు దెబ్బకొట్టబోదని అన్నారు. ఐంగారు బాధపడకోసే పనులు చేయదని ఆయన అన్నారు.

స్టూడియోలో నెలకొల్పిన గణపతి విగ్రహంపద్ద శ్రీ ప్రసాద్ జ్యోతి వెలిగించిన తర్వాత ఆర్థికమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి మొదటి ఫ్లోర్‌ను ప్రారంభించారు. వాహినీ అధినేత శ్రీ బి. నాగిరెడ్డి తొలి చిత్రం "దానవీర శూరకర్ణ" షూటింగ్‌కు కెమెరా స్విచ్ ఆన్‌చేశారు. సుప్రసిద్ధ తమిళ నటుడు శ్రీ ఎం. జి. ఆర్. క్లాప్ కొట్టారు. అనంతరం ప్రసంగాలుజరిగాయి.

శ్రీ పిడతల రంగారెడ్డి ప్రసంగిస్తూ చిత్రపరిశ్రమకు ఇతర రాష్ట్రాలలో ఉన్న ఏ సౌకర్యాన్నయినా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇస్తుందని హామీ ఇచ్చారు, ఈ అవకాశాన్ని పరిశ్రమవారు వినియోగించుకోవాలని కోరారు. శ్రీ రామారావు స్టూడియో ప్రారంభోత్సవంతో రాష్ట్రంలో పరిశ్రమకు సుస్థిరపునాదులు ఏర్పడ్డాయని, ఆయన కోరినకోర్కెలన్నిటినీ ప్రభుత్వం మన్నించకపోయినా ఆయన ప్రభుత్వం కోర్కెమన్నించి స్టూడియో నిర్మించినందుకు ప్రజలు, ప్రభుత్వము కూడా ఆనందిస్తున్నదని అన్నారు. స్టూడియోల నిర్మాణంతోపాటు ఉత్తమ చిత్రాల నిర్మాణానికి దోహదం చేయాలన్న లక్ష్యాన్ని కూడా పేర్కొన్నారు. రామారావు కొత్త వారిని ప్రోత్సహించాలని సూచించారు.

శ్రీ యల్. వి. ప్రసాద్ మాట్లాడుతూ ఫిలిం పరిశ్రమలో యువకులు రావడం ఎవరో ఒక్కరు వారినిపరిచయంచేయడం జరుగుతుందని. దాన్ని జ్ఞాపకం ఉంచుకొని రామారావు తనకు ఈ విధంగా

(మిగతా 2వ పేజీలో)

సిరియా సేనలతో వామపక్ష, పాలస్తీనా దళాల పోరాటం

బీరుట్, జూన్ 7 (రాయిటర్)

దాదాపు 25 వేల మంది సైనికులు, వైమానిక, నౌకాదళాలలో సిరియా నేడు లెబనాన్‌పై పెద్దఎత్తున దాడిసాగించింది.

సిరియా సేనలకు, వామపక్ష దళాలు, పాలస్తీనా దళాలలోని ఒక వర్గానికిమధ్య బీరుట్‌లోను ఆ పరిసర ప్రాంతాలలోను ఆడుగుడుగునా పోరాటం జరుగుతున్నది.

సిరియా బలాలు క్షేపణీ విమానస్థావరం పైన, వామపక్షాల ఆధీనంలో గల పరయా ఇంటూనా పట్టణాలపైన బాంబింగ్ జరిపినట్లు పాలస్తీనా రేడియో తెలియజేసింది.

సిరియాటాంక్ దళాలు లెబనాన్ తూర్పు భాగాన్ని దాటవరకుఆక్రమించుకొన్నాయి

సిరియా పటాలాలు కొన్ని తిరుగుబాటు చేసినట్లు పాలస్తీనా రేడియో నేటి మధ్యాహ్నం ఒకవార్త ప్రసారంచేసింది

బీరుట్ విమానాశ్రయాన్ని మూసివేస్తున్నట్లు అధికారులునేడుప్రకటించారు

సిరియా అనుకూల ప్రతికూల వామపక్ష వర్గాలమధ్య ఘర్షణలు జరుగుతున్న బీరుట్ పశ్చిమ భాగంలో కాల్పుల విరమణ జరిగినట్లు దక్షిణ పక్షాలకు చెందిన రేడియో పేర్కొన్నది.

నగరంలో నిన్న, నేడు కూడా సిరియా వ్యతిరేక దళాలు సిరియా అధికార పక్షం బాత్ సోషలిస్టుపార్టీని అనుకూలించే స్థానిక పార్టీ కార్యాలయంపై, ఇతర సంస్థలపై దాడులు జరపగా, సిరియా అనుకూల పాలస్తీనా పక్షాలైన పయీకా, అల్ వతాన్ గెరిల్లాలు లెబనాన్ కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంపై దాడులుచేసి,

(మిగతా 2వ పేజీలో)

మానవహక్కుల ఉల్లంఘనపై దర్యాప్తు సూచనకు తిరస్కృతి

అంతర్జాతీయ సంస్థ ఆరోపణలకుజవాబు

ఐక్యరాజ్యసమితి, జూన్ 7 (సమాచార్)

అత్యవసర పరిస్థితి ప్రకటించిన తర్వాత ఐక్యరాజ్యసమితి మానవహక్కుల విభాగానికి భారత ప్రభుత్వం ఉల్లంఘించినట్లు అంతర్జాతీయ మానవహక్కుల సంఘం చేసిన ఆరోపణలను సమితిలోని భారతీయ ప్రతినిధివర్గం నేడు ఖండించింది.

ఈ ఆరోపణలకు ఆధారం లేదని వారు ఒక ప్రకటనలో త్రోసిపుచ్చారు.

మానవ హక్కుల ఉల్లంఘనపై సమితి ఆధ్వర్యాన దర్యాప్తు జరగాలని హక్కుల సంఘంచేసిన ప్రతిపాదన తప్పుబట్టదగ్గదే కాని, చట్టరీత్యగా కాని సామంజస్యత ఏమీ లేదని, కనుక వారు భారతదేశ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోరాదని వారన్నారు.

న్యూయార్క్ నగరం కేంద్రంగా పని చేస్తున్న అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఇటీవల సమితి ప్రధాన కార్యదర్శికి ఒక లేఖ వ్రాస్తూ పై ప్రతిపాదన చేసింది. "పరాస్వామ్యంకోసం పనిచేసే భారతీయులు" అనే పేరిట అమెరికాలో స్థిరపడిన కొందరు భారతీయులు ఏర్పాటు చేసిన ఒక సంస్థ అందజేసిన సమాచారం ఆధారంగా హక్కుల సంఘం ఆ లేఖ వ్రాసింది.

అందుకు భారతీయ ప్రతినిధివర్గం సమాధానమిస్తూ, ప్రాథమిక మానవ హక్కుల పరిరక్షణ అయా దేశాల అంతరంగిక వ్యవహారమని, అంతర్జాతీయ శాంతిభద్రతలకు ప్రమాదం ఏర్పడితేతప్ప ఐక్యరాజ్యసమితి ఆ విషయంలో జోక్యం చేసుకోరాదని సమితిప్రణాళిక నిర్దేశిస్తున్నదని పేర్కొన్నది.

అంతేగాక, వ్యక్తి స్వేచ్ఛ తట్టాలికి లోబడి ఉంటుందని సమితి ప్రణాళికలో మానవహక్కులకు సంబంధించినఆర్టికల్ స్పష్టంచేస్తున్నదని కూడా వారన్నారు.

పరిస్థితికారకత్వాలను ఎదుర్కొనడానికి గైకొన్న రాజ్యాంగబద్ధమైన చర్యలను పరిశీలించడం నిష్పక్షపాతమని వారన్నారు

అత్యవసర పరిస్థితి ప్రకటనకు భారత ప్రభుత్వంచూపినకారణాలు తాపనవరంగా కాని, నైతికంగాకాని నిలువవని మానవ హక్కుల సంఘం అనడాన్ని భారత ప్రతినిధివర్గం ప్రస్తావిస్తూ అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనడానికి మన రాజ్యాంగంలో గల నిబంధనలను వారు సరిగా అర్థంచేసుకోలేదని విమర్శించింది.

భారత ప్రభుత్వ చర్యలకు ప్రజలే న్యాయనిర్ణేతలని, మానవహక్కుల సంఘం ఇట్టి ఆరోపణలు చేయడం వల్ల విచ్ఛిన్న కర శక్తులకు మరింత ప్రోత్సాహం కలుగుతుంది తప్ప వేరే ప్రయోజనం ఉండిదోదని భారత ప్రతినిధివర్గం స్పష్టం చేసింది.

గురింపులేని సూళ్ళు మూసివేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
సికిందరాబాద్, జూన్ 7

సికిందరాబాద్ కె. జి. నుండి హైస్కూలు స్థాయివరకు పాఠశాలలో కొత్తగా ప్రవేశాలకు అవకాశంలేదని బోర్డులు పెట్టారు. ఇది వందలాదిమంది తల్లితండ్రులు, పిల్లలకు అందోళన కలిగిస్తున్నది.

తరగతులలో నిర్ణీతసంఖ్యకు మించి విద్యార్థులను చేర్చుకోవద్దని విద్యాశాఖ ఆదేశాలుజారీ చేసినందువల్ల తమపాఠశాలలో కొత్తవిద్యార్థులను చేర్చుకోలేమని పాఠశాలల అధికారులు చెబుతున్నారు.

గుర్తింపులేని పాఠశాలలోచదివేవిద్యార్థులను పబ్లిక్ పరీక్షలకు హాజరుకావివ్వబోమని అస్కూళ్ళు ఇచ్చే టిసిలమీద రాంతబోమనీ విద్యాశాఖ అధికారులు హెచ్చరికలు చేస్తున్నారు. ఈ స్కూళ్లను మూసివేయడానికి ఎందుకు తర్వాత గెకొనడం లేదో అర్థంకావడంలేదని విద్యార్థుల తులాల సంఘం కార్యదర్శి శ్రీ కాశీరామ్ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

గుర్తింపులేని స్కూళ్లను మూసివేసి విద్యార్థులకు గుర్తింపుపొందిన పాఠశాలలో ప్రవేశాలకు అవసరమైన ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్య పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అకాలీదళ్ రద్దు

అంబాలా, జూన్ 7 (సమాచార్)

హర్యానాలో అకాలీదళ్ రద్దయినట్లు పార్టీ అధ్యక్షులు శ్రీకర్నాల్ సింగ్‌తక్కార్ నిన్న ఇక్కడి ప్రకటించారు.

రాష్ట్ర పారిశ్రామిక, సాంకేతిక సలహాసంస్థ త్వరలో ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు, జూన్ 7

ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేకంగా ఒక పారిశ్రామిక, సాంకేతిక సలహాల సంస్థను త్వరలో నెలకొల్పనున్నట్లు భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రఘురామ్ నేడిక్కడ చెప్పారు.

పటంచెరువద్ద విద్యుత్ స్టీల్ సంస్థలో పరిశ్రమ లోహాల కర్మాగారానికి శంకుస్థాపనచేస్తూ ఆయన పై ప్రకటన చేశారు.

సమర్థులు, సాంకేతికజ్ఞులైన పలువురు నూతన పారిశ్రామిక వేత్తలు పరిశ్రమలు స్థాపించడానికి ఆర్థిక వనరులు లేకుండా ఉన్నారనీ అట్టివారికి పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు ఆర్థిక సహకారాన్ని అందజేస్తుందనీ ఆయన అన్నారు.

అన్ని ప్రాంతాలలోనూ సమానస్థాయిలో పారిశ్రామికాభివృద్ధిని సాధించడం అవసరమనీ, అలా జరగని పక్షంలో వెనుకబడి ఉన్న ప్రాంతాలు పారిశ్రామికంగా మరింత వెనుకబడి పోతాయనీ ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో పలు పరిశ్రమలకు సంయుక్త ఆధ్వర్యంలో నెలకొల్పడానికి దోహదంచేసే విశేషమైన పారిశ్రామిక అభివృద్ధిని సాధించినందుకు రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎమ్. వెంకటరత్నమును ఆయన అభినందించారు.

రాష్ట్ర పరిశ్రమలమంత్రి శ్రీ పి. జనారెడ్డి పథకు అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ రాష్ట్రంలోని పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ దేశంలోని పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్లలోనే ప్రథమ స్థానం సాధించుకున్నదనీ, సంయుక్త ఆధ్వర్యములో పరిశ్రమల స్థాపనకు ప్రాతిపదిక వేయడమేకాక అత్యధిక సంఖ్యలో రాష్ట్రములో సంయుక్త ఆధ్వర్యం పరిశ్రమలు స్థాపించడంలో కూడా ఈ కార్పొరేషన్ విజయం సాధించిందనీ అన్నారు.

విద్యుత్ స్టీల్స్ సంస్థ చైర్మన్ రాష్ట్ర పారిశ్రామిక సౌకర్యాల కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి. ఎ. రామారావు పథకు స్వాగతం చెప్పారు.

సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎ. సురేందర్ పథకు వందన సమర్పణ చేశారు.

పంచాంగం

మంగళవారం, జూన్ 8

సౌమ్యశ్రీ దాంద్రమాన సలనామ సంవత్సర జ్యేష్ఠ శుక్ల ఏకాదశి రాత్రి గం. 9-24 నిముల వరకు. తదుపరి ద్వాదశి చిత్త రాత్రి గం. 9-41 నిముల వరకు, తర్వాత స్వాతి. వర్జ్యం ఉదయం గం. 7-06 నిముల నుండి గం. 8-34 నిముల వరకు.

దినమంతయూ సర్వ సాధారణముగా శుభము.

ఉదయము ప్రయాణములకు, ఉద్యోగ ప్రయత్నములకు, స్త్రీకృత్యలేషణకు శుభము.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకు, బహిరంగ సభలకు శుభము.

వ్యాపారరంగం:- పెండి బంగారములు స్టాకులు, షేర్లు యధాతథముగా నుండును. నూనెలు, నూనె గింజలు, క్షీరత్తి, జనపనార ధర హెచ్చును.

ఆంధ్రభూమి

మంగళవారం, జూన్ 8

చేనేత పరిశ్రమ:

కొత్త అవకాశాలు

నగరంలో ఒకానొక సదస్సులో ప్రసంగిస్తూ రాష్ట్ర చేనేత శాఖామంత్రి శ్రీ కె. వి. కేశవులుగారు వెల్లడించిన విషయం నలుగురూ సంతోషించదగినది:- మన రాష్ట్రం నుండి రెడీమేడ్ దుస్తుల (చేనేత) ఎగుమతులు ప్రోత్సాహకరంగా ఉన్నాయన్నారు:- విదేశాలలో వాటికిగిరాకీ ఎక్కువైందట:- కడచిన ఆరుమాసాలలోనూ 25 లక్షలరూపాయల కిమ్మత్తుకల రెడీమేడ్ చేనేత దుస్తులను మనరాష్ట్రం ఎగుమతి చేసిందట:- ఇంకొక శుభవార్తకూడా చెప్పారు:- లండన్‌లోని ఒక బ్యాంకు మన రాష్ట్రానికి 20 లక్షల స్టెర్లింగ్ పౌండ్లను అడ్వాన్సుగా ఇవ్వటానికి సిద్ధంగా ఉంది:- అందులో కొంత భాగం రెడీమేడ్ దుస్తులు తయారుచేసే యంత్రాల రూపంలో ఇస్తుంది:- ఆ మేరకు మనదగ్గరనుండి రెడీమేడ్ దుస్తులను తీసుకుంటుంది:- లండన్‌లో మన రెడీమేడ్ దుస్తులకు బ్రహ్మాండమైనగిరాకీఉండకపోతే, ఇంత ఉదారమైన అడ్వాన్సుతో బ్యాంకు ముందుకురాదు:-

ఈ సందర్భంలోనే మంత్రి కేశవులుగారు మరొక అంశాన్ని తెలియచేశారు:- దేశం నుండి రెడీమేడ్ దుస్తులు ఎగుమతిచేసేవారు ఒకరితో ఒకరు విపరీతంగా పోటీపడి, ధరలు తగ్గించటం వల్ల మన దేశానికి ఎంతో విదేశ మారకద్రవ్యం నష్టమవుతున్నది:- ఈ పరిణామాన్ని అరికట్టడానికి కేంద్రం చర్యతీసుకోబోతున్నదట:- ఎగుమతి దారుల సమాఖ్య నొకటి ఏర్పాటు చేసి రెడీమేడ్ దుస్తులకు కనిసధర నిర్ణయించటానికి యోచిస్తున్నదట:- చేనేత వస్త్రాలను, వాటితో తయారైన రెడీమేడ్ దుస్తులను మనతోపాటు మరికొన్ని రాష్ట్రాలుకూడా ఎగుమతి చేస్తున్నాయి:- ఐతే, ఈ విషయంలో మన రాష్ట్రం ఒక ప్రత్యేకత సంతరించుకున్నది:- తక్కిన రాష్ట్రాలలో ఎగుమతుల వ్యాపారం చాలావరకు ప్రైవేటు వర్తకుల చేతులలో ఉన్నది:- దళారీలు విపరీతంగా లాభపడుతున్నారు:- మంత్రిశ్రీ కేశవులుగారు మనరాష్ట్రంలో చేనేతపరిశ్రమను ఆద్యంతం ప్రక్షాళితంచేసి, దానికొక కొత్తరూపాన్నివ్వటానికి యత్నిస్తున్నారు:-

ఆయన చేపట్టిన కార్యక్రమాలు దళారీలనుతొలగించి నేత కార్మికులకు, రెడీమేడ్ దుస్తులనుతయారుచేసే కుటుంబపు కార్మికులకు న్యాయం చేకూర్చేరీతిలో ఉన్నాయి:- ప్రతి జిల్లాలోను రెడీమేడ్ దుస్తుల కోపరేటివ్ సొసైటీ ఏర్పడింది:- వాటన్నిటితోనూ కలిసిన రాష్ట్రస్థాయి ఫెడరేషన్‌కూడా ఏర్పడింది:- ఈసొసైటీల ద్వారానే కడచిన 5,6 మాసాలలో 25 లక్షల రూపాయల విలువైన రెడీమేడ్ దుస్తుల ఎగుమతి జరిగింది:- అంతేకాదు, కోట్ల కొలదీ రూపాయల సరుకు సకు విదేశాలనుండి ఆర్డర్లు వచ్చాయి:- ప్రస్తుతం ఈ కోపరేటివ్ రంగంలోనే రోజుకు రెండువేలపర్టులు (ఎగుమతి రకం) తయారవుతున్నాయి:- ఈఉత్పత్తి త్వరలోనే దినానికి 15 వేలపర్టులు చేరుకొనే అవకాశాలు ఉన్నాయి:-

తక్కిన రాష్ట్రాలకూ, ఆంధ్రప్రదేశ్‌కూ ఉన్న వ్యత్యాసం ఇదే:- దళారీలను పూర్తిగా తొలగించటం:- దీనివల్ల చేనేత కార్మికులకు ఎంతో మేలు జరిగి వస్త్రోత్పత్తిలో వైవిధ్యాన్ని పెంచుకోగలిగే అవకాశం ఏర్పడింది:- వాళ్ళ సరుకులకు కూడా సముచితమైన ధర ముడుతున్నది:- కోపరేటివ్ సంస్థలవారు ఉత్పత్తిదారు నుండి సరాసరి సరుకు కొనుగోలు చేస్తున్నారు:- కుట్టుపని వారిని నియమించి దుస్తులు తయారు చేయిస్తున్నారు,- మధ్యదళారీల కమీషన్ లేకపోవటంవల్ల కుట్టువనివారికి శ్రమకు తగిన ప్రతిఫలం ఇవ్వగలుగుతున్నారు:- దర్జీలుకొక్కరు తమపనిబట్టి రోజుకు ఆరు రూపాయలనుండి 15 రూపాయలవరకు సంపాదించగలుగుతున్నారంటే సామాన్యవిషయంకాదు:- వీరిలో అన్ని మతాలకు, కులాలకు చెందినవారున్నారు. మహిళలుకూడా ఉన్నారు:- ప్రస్తుతం సహకార రంగంలో ఒక వెయ్యి కుట్టుమిషన్లు అహోరాత్రాలు పని చేస్తున్నాయి:- ఎగుమతులు పెరిగినకొద్దీ ఈ రంగం బాగా విస్తరిస్తుంది:- ఇవాళ మనరాష్ట్రం రెడీమేడ్ దుస్తులను భారీగా కొనుగోలు చేయటానికి ఒక లండన్ బ్యాంకు ముందుకు వచ్చింది:- ఉత్తరోత్తరా యూరప్ దేశాల నుండి మరికొన్ని బ్యాంకులు ముందుకు రావచ్చును:- ఆకర్షణీయమైన ప్రచారం విదేశాలలో జరిపిస్తే మన చేనేత వస్త్రాలకు, రెడీమేడ్ దుస్తులకు మార్కెట్ ఎంతైనా పెరుగుతుంది:-

రాష్ట్రంలో చేనేత పరిశ్రమను ఆధునీకరణ చేయటానికి దానికొక నవజీవనం ఇవ్వటానికి చేనేత కార్మికులకు న్యాయం చేకూర్చటానికి రాష్ట్ర ప్రభుత్వం కొత్త కార్యక్రమాలు చేపట్టింది:- ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు ఆరులక్షల మగ్గాలున్నాయి:- వాటికి సాలీనా 400 కోట్ల రూపాయల కిమ్మత్తుగల వస్త్రాన్ని ఉత్పత్తిచేసే శక్తి ఉంది:- కాని, నూలు దొరకక చాలామగ్గాలు పని చేయటంలేదు:- కేశవులుగారు ఈ శాఖను చేపట్టిన తరువాత చేనేత వస్త్రాల కొనుగోలుపై రిబేటు రద్దు చేశారు:- రిబేటు నిజానికి అటు ఉత్పత్తిదారునకు, ఇటు కొనుగోలుదారునకు సాయం చేయటంలేదు:- దళారీ సంస్థల లాభాలకు మాత్రమే ఉపయోగిస్తున్నది:- రాష్ట్రంలో సిల్కుపరిశ్రమ అభివృద్ధికికూడా ప్రభుత్వం భారీ ఎత్తున పథకాలు చేపట్టింది:- చేనేత పరిశ్రమకు దక్షత కలిగిన నాయకత్వంఉండి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు సక్రమంగా అమలు జరిగితే రాష్ట్రంలో చేనేత పరిశ్రమ బలాన్ని పుంజుకొని లక్షలాది కార్మికులకు ఉపాధి కల్పిస్తుంది.- తద్వారా రాష్ట్ర ఆర్థికస్వావలంబనకూడా సమకూరుతుంది.-

ఖురేషి ప్రసంగం

(1వ పేజీ తరువాయి)

సహకరిస్తుందని విశ్వసిస్తున్నాను అన్నారాయన.

సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎమ్. ఎల్. ఎన్. శాస్త్రి ప్రసంగిస్తూ తమ కార్మిక సంఘంలో 52 వేల మంది రెవిన్యూ సిబ్బంది సభ్యులుగా ఉన్నారనీ, 81 శాఖలు పనిచేస్తున్నాయని తమ సభ్యులందరూ ప్రధాని 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం అమలుకు ఉద్యమించుటకు అంకితమవుతారని చెప్పారు.

రెవిన్యూ సిబ్బంది సమస్యలపరిష్కారానికి మంత్రి ఖురేషి చేయవలసిన కృషిపట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

రైతు ప్రయాణీకులకు అనేక సౌకర్యాలను కల్పించే నిమిత్తం ఇప్పుడు సాలీనా 4 కోట్ల రూపాయలకన్నా ఎగ్గు పెడుతున్నట్లు కేంద్ర రైల్వేల సహాయ మంత్రి శ్రీ మహమ్మద్ షఫీ ఖురేషి నేడిక్కడ చెప్పారు.

రైల్వేలు తనకు లభ్యమయ్యే వనరులతో ప్రయాణీకులకు ఇలాంటి అనేక సౌకర్యాలను కలుగజేయడానికి తాయత్తులా కృషిచేస్తాయని ఆయన అన్నారు.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో మరమ్మతులుచేసి ఆధునిక సదుపాయాలను కలుగచేసిన సెకండ్‌క్లాస్ వెయిటింగ్ హాల్‌కు శ్రీ ఖురేషి నేడు ప్రారంభోత్సవం చేశారు.

రైల్వేలలో ఇప్పుడు తిరిగి క్రమశిక్షణ నెలకొన్నదని మంత్రి చెప్పారు.

దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ కె.ఎస్. రాజన్ మాట్లాడుతూ, రైల్వేలు ఇప్పుడు సమర్థతతో పనిచేస్తున్నట్లు గుర్తింపు కలిగిందని అన్నారు.

కొలంబో డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ గుర్జన్‌రాయ్ మంత్రికి స్వాగతం చెప్పారు.

సెకండ్‌క్లాస్ బుకింగ్ ఆఫీసులో ప్రారంభోత్సవం చేసిన అనంతరం మంత్రి శ్రీ ఖురేషి లాలాగూడలోని రైల్వే ఆస్పత్రిని, రైల్వే అప్పర్ ప్రైమరీ స్కూలు, రైల్వే జూనియర్ కాలేజీలను సందర్శించారు.

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరు రోగులకు దక్షిణ మధ్య రైల్వే మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు శ్రీమతి రాజన్ విరాళంగా సమర్పించిన వెయ్యి రూపాయలు, రెండు వందల రూపాయల చెక్కులను శ్రీ ఖురేషీ అందజేశారు.

పాతనగరం వీధులలో ముఖ్యమంత్రి పాదయాత్ర

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 7

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు పాతనగరంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు పాదయాత్ర జరిపారు. ఈ పాదయాత్రను రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఏర్పాటు చేసింది. పాదయాత్ర చార్‌మినార్ నుంచి గౌశీపురావరకు జరిగింది. ముఖ్యమంత్రి ఈ పాదయాత్రలో మురికి వాడలను చూచారు. పలువురు పౌరులు వీధి దీపాలు సరిగా వెలుగడం లేదని, పారిసాకర్యాలు సరిగాలేవని ఫిర్యాదు చేశారు.

పాదయాత్ర తర్వాత గౌశీపురాలో జరిగిన బహిరంగసభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూయూత్ కాంగ్రెసుకార్యకర్తలు ప్రజలసమస్యల పరిష్కారానికి తోడ్పడాలని పనిని సమర్థంగా కొనసాగించడానికి వార్డువారీ సంఘాలను ఏర్పాటుచేయాలని కోరారు.

ముఖ్యమంత్రివెంట కార్మికశాఖమంత్రి శ్రీ టి. అంజయ్య, మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ తల్లా సుబ్బారాయుడు, చేనేతశాఖమంత్రి శ్రీ కె. వి. కేశవులు, అబ్కారీశాఖమంత్రి శ్రీ వి. పురుషోత్తం రెడ్డి, నగరాభివృద్ధి సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి పరోజనిపుల్లారెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు పున్నారు.

రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. శేషగిరిరావు, కార్యదర్శి శ్రీ వి. హనుమంతరావు, మంత్రులు బహిరంగ సభలో ప్రసంగించారు.

ముఖ్యమంత్రి తదితరులు మొక్కలు నాటారు.

హైదరాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శివశంకరిగౌడ్ నాయకత్వాన, కార్యకర్తలు అల్వాల్ గ్రామ పంచాయతీలో పాదయాత్ర జరిపి, ప్రజల కష్టనిష్టురాలు తెలుసుకోవడానికి ఇంటింటికి వెళ్లారు.

హైదరాబాద్ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ అధ్యక్షుడు శ్రీ వి. సుదర్శనరావు పయోజన రాత్రి పాఠశాలకు ప్రారంభోత్సవం జరిపారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి లలితా రావ్ యాదవ్ అల్వాలలో యూత్ కాంగ్రెస్ కార్యాలయానికి ప్రారంభోత్సవం జరిపారు. త్రయుటలు శివశంకర్, కోదండ రెడ్డి మొదలైనవారు ప్రసంగించారు.

సర్సాపూర్‌లో కుట్టు మిషన్లు పంపిణీ

సర్సాపూర్, జూన్ 7

హైదరాబాదు సెంట్రల్ బ్యాంకు సర్సాపూర్ గ్రామంలోని బలహీనవర్గాలకు చెందిన పదుగురు స్త్రీలకు కుట్టుమిషన్లు, బట్టగుడు కూరగాయల వ్యాపారులకు ఒక్కొక్కరికి 500 రూపాయలచొప్పున రుణాలు మంజూరుచేసింది.

పెదక్ సబ్‌కలెక్టర్, సర్సాపూర్ సమితి ప్రత్యేకఅధికారి శ్రీ ఎ. ఈ కుట్టుమిషన్లు, రుణాలను పంపిణీచేశారు. ఈ సంబంధంగా జరిగిన సమావేశానికి తహసీల్దారు శ్రీ వేంకటేశమ్ బి.డి.వో శ్రీ ఇంద్రసేనరెడ్డి బ్యాంకు మేనేజర్ శ్రీ వాజ్‌పాయి హాజరైనారు.

లెబనాన్ పోరాటం

(1వ పేజీ తరువాయి)

వానరెట్ సంస్థకు చెందిన వస్తువులను అపహరించారు.

ఈ పరస్పర దాడులు, ఘర్షణలలో నిన్న, నేడు కూడా పలువురు మరణించగా మరి అనేక మంది గాయపడ్డారు.

ఈ ఘర్షణలలోగాని, పోరాటంలోగాని దక్షిణ ప్రజలు పాల్గొనటంలేదు

పోకే, ఈజిప్టు ఇజ్రాయిల్‌లో రెండవసారి చేసుకొన్న ఒప్పందాన్ని సమర్థించి నందుకు పాలస్తీనా సంస్థ రేడియో కేంద్రాన్ని స్వాధీనపరచుకొన్న ఈజిప్టు ఇప్పుడు, తిరిగి వారు కైరో రేడియోలో ప్రసారాలు ప్రారంభించడానికి అనుమతి నిచ్చింది.

ఇదిలా ఉండగా, లెబనాన్ పరిస్థితిపై చర్చలకు అరబ్ శిఖరాగ్ర సమావేశం ఏర్పాటుకావాలని పాలస్తీనా విమోచన సంస్థ కోరుతున్నట్లు ఈజిప్టులోని ఆ సంస్థ ప్రతినిధి గమాల్ ఎల్ సురాని నేటి ఉదయం ప్రకటించారు.

ఈ సమస్యపై అరబ్ లీగ్ సమావేశం జరగాలని పాలస్తీనా సంస్థ లిబియా నేత లోగడచేసిన విజ్ఞప్తికి లీగ్ సమ్మతించి, సమావేశానికి పిలుపుకూడా ఇచ్చింది. కాని పాలస్తీనా సంస్థ తిరిగి తన అభిప్రాయం మార్చుకొని వైఖరిగా కోరింది

విద్యార్థుల నైతిక స్థాయి పెంచడంలో ఎన్.సి.సి.పాత్ర

గవర్నర్ సుఖాడియా ప్రశంస

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 7

యువకులు, ముఖ్యంగా విద్యార్థులు క్రమశిక్షణను, సమైక్యతాభావాన్ని అలవరచుకోవాలని రాష్ట్ర గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా నేడిక్కడ అన్నారు.

అఖిల భారత వాయుసైనిక శిబిరం ఎన్. సి. సి. కేడెట్ల శిక్షణ ముగింపు సభలో గవర్నర్ శ్రీ సుఖాడియా ప్రసంగిస్తూ పై సూచన చేశారు.

బాలబాలికల నైతికస్థాయిని పెంచడంలో ఎన్. సి. సి. ప్రశంసనీయమైన పాత్ర నిర్వహిస్తున్నదని ఆయన అన్నారు

గత 14 రోజులుగా జేగంపేటలో ఎన్.సి.సి. వాయుసైనికుల శిక్షణ శిబిరం నేడు ముగిసిన సందర్భంగా గవర్నర్ సుఖాడియా ప్రసంగిస్తూ ఇట్టి శిబిరం నిర్వహణం వివిధ ప్రాంతాలకు చెందినవారు ఒకచోట నివసిస్తూ సమైక్యతాభావాన్ని అలవరచుకొనడానికి అవకాశం కల్పుతుందని ఆయన అన్నారు.

దేశం వివిధ రంగాలలో ఎంతో అభివృద్ధిని సాధించినా ఇంకా ప్రజల జీవన ప్రమాణం అభివృద్ధిచెందిన దేశాలతో పోల్చిచూస్తే చాలా తక్కువగానే ఉందని, దేశప్రజల జీవనప్రమాణాల అభివృద్ధికి ఇంకా చాలా కృషిచేయవలసి యున్నదనీ ఆయన అన్నారు.

అభివృద్ధి సాధనకు సమైక్యత క్రమశిక్షణ అవసరమని ఆయన అన్నారు పలకు ముందుగా శ్రీ సుఖాడియా కేడెట్ల సైనికవందనం స్వీకరించారు.

పోటీలలో వివిధ దళాలకు ఆయన బహుమతులు సంచిపెట్టారు.

ఘనపురం పశు వైద్యశాల భవన ప్రవేశోత్సవం

వరంగల్ జూన్ 7

వరంగల్ జిల్లా ఘనపురం గ్రామంలో పశుగణాభివృద్ధి భవనానికి మార్కెటింగ్ కమిటీ అధ్యక్షుడు శ్రీ సి హెచ్. రంగయ్య ఈ నెల 25వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. ఇక్కడ ఏర్పాటైన పశుశాల డాక్టర్. ఎ. రామచంద్రరాజు అధ్యక్షత వహించారు. జనగామ పశుగణాభివృద్ధి కేంద్రం అధికారి డాక్టర్ ఎమ్.ఎ.గఫూర్ బ్లాక్ డెవలప్‌మెంటు అధికారి శ్రీనివ్యయ్య ప్రభృతులు ఈ కార్యక్రమానికి హాజరైనారు.

డాక్టర్ ఎ. చంద్రమౌళి వందన సమర్పణతో సభ ముగిసినది.

వుక్కసెట్టి వాగు వంతెన నిర్మాణంపై త్వరలో పరిశీలన

మంత్రి మహేంద్రనాథ్ హామీ

ఆత్మకూరు, జూన్ 7

వనపర్తి పట్టణం. ఆత్మకూరు. పట్టణాల మధ్యగల 'వుక్కసెట్టి వాగుపై వంతెన నిర్మాణాన్ని సత్వరం చేపట్టాలని ఆత్మకూరు తాలూకా కాంగ్రెస్ నిర్మాణ కార్యకర్తల సదస్సు రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

గురువారం నాడు ఇక్కడ శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆమోదించిన తీర్మానంలో ఈ వంతెన లేకపోవడం వల్ల రాక పోకలకు కలుగుతున్న ఇబ్బందిని గురించి వివరించారు.

బండరుపల్లె నుండి ఆత్మకూరు వరకు గల జిల్లాపరిషత్ రోడ్డును మరమ్మతు లేకుండా ఉపేక్షించడం వల్ల ఈ సదస్సు ఆందోళన వ్యక్తం చేసింది. ఈ రోడ్డు మరమ్మతుల బాధ్యతను రోడ్లు భవనాల శాఖ స్వయంగా చేపట్టాలని కోరుతూ శ్రీ మురళీధరరెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సదస్సు ఆమోదించింది.

కరువు సహాయక కార్యక్రమం క్రింద నిర్మాణం పనులకు కేటాయించిన విధుల దుర్వినియోగం శేషులపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని మరో తీర్మానం ద్వారా కోరారు.

మార్కెటింగ్ శాఖ మంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ ఈ సదస్సులో ప్రసంగిస్తూ వుక్కసెట్టి వాగు వంతెన నిర్మాణం త్వరలో ప్రారంభించే విషయం ప్రభుత్వం పరిశీలిస్తుందని హామీ ఇచ్చారు

రంజోల్‌కు టెలిఫోన్ సౌకర్యం

ఆర్యా,

జహీరాబాద్ తాలూకాలో రంజోల్ పెద్ద గ్రామం. బదుపేలకు పైగా జనాభా గలదు. ఇక్కడ సబ్‌పోస్టాఫీసు. ప్రభుత్వ జూనియర్ కళాశాల తదితర కార్యాలయాలు ఉన్నాయి. కాని మా గ్రామానికి టెలిఫోన్ సౌకర్యం లేదు, ముఖ్యంగా ఇక్కడి తోళ్ళ వ్యాపారస్తులు ఎక్కువ. ఇక్కడి టెలిఫోన్ సౌకర్యం లేనందున ఏదైనా అవసరము కలిగితే బదు కిలోమీటర్ల దూరంలో ఉన్న జహీరాబాద్ వెళ్ళి మాట్లాడాలి. కనుక అధికారులు ఈ గ్రామ సమస్యను పరిశీలించి వెంటనే ఇక్కడ టెలిఫోన్‌సౌకర్యం కల్పించాలని కోరుతున్నాము.

జె. పాండురంగారెడ్డి
మహమ్మద్ ఇస్మాయిల్
రాచన్న

రంజోల్:

* * *

మంథని బస్‌స్టాండ్ దుస్థితి

ఆర్యా,

తాలూకా కేంద్రమైన మా మంథని గ్రామం ఇక్కడి చుట్టు ప్రక్కల యాభై గ్రామాలకు కూడలిస్థలము. ఇక్కడ బస్సుస్టాండు ఎప్పుడూ ప్రయాణీకులతో నిండి ఉంటుంది. రోజుకు సుమారు డెబ్బై అయిదు బసులు వచ్చిపోతుంటాయి. కాని ఇక్కడ బస్‌స్టాండ్ పరిస్థితి దర్శనీయం.

బస్‌స్టాండులో మదుగుబొట్టి ఉన్నది. కాని అదిఎప్పుడూఅపరిశుభ్రంగా ఉండటం వల్ల ప్రయాణీకులకు ఉపయోగకరంగా లేదు. ప్రయాణీకుల విశ్రాంతి గృహంలో పందా ఉన్నది. కాని అదెప్పుడూ తెరవరు. వేసవిలో ప్రయాణీకుల దప్పిదీర్చగలిగేరాక ఇబ్బందిపడుతున్నారు. కొంచెం డబ్బు ఖర్చుపెడితే ఎంతమేలు జరుగుతుంది. బస్‌స్టాండ్‌లో మంచినీటి బావి ఉన్నది. కాని నీళ్లరోడుకోవడానికి చేదుతాడు లేకపోవడం వల్ల రాక పోకలకు ఇబ్బందిగా ఉంటుంది. ఇక్కడ ఉన్న ఏ గంటనేపోవస్తున్నది. పనిచేసే పరిస్థితిలో లేకపోవడంవల్ల నీరు వృథాగా పోతుంది. ఇక ప్రయాణీకులు కూర్చోవడానికి బెంచీలుబదుసీట్లుఉన్నాయి. కాని అవి ఎప్పుడూసిగరెట్, బీడీముక్కలతో పండ్లకొక్కలతో నిండి ఉంటాయి. ఇక కూర్చోవడానికి వీలు ఎక్కడిది? బస్‌స్టాండ్ ఆవరణలో విలువబోవాలంటే బస్సుల రాకపోకలతోదుమ్ము లేస్తున్నది. ఇన్ని కష్టాలుపడి బస్సుల కోసం వేచిచూచే సకాలంలో రాకపోవడం వల్ల ప్రయాణీకులు నిరాశపడాల్సి వస్తున్నది. కనుక ఆర్.టి.సి అధికారులు ప్రయాణీకుల సమస్యలను గమనించి బస్సుస్టాండును బాగుచేయించి సకాలంలో బస్సుల రాకపోకలు జరిగేటట్లు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

టి. శంకరరమణ

మంథని

* * *

రామన్నపేట గ్రంథాలయదుస్థితి

ఆర్యా,

మా రామన్నపేటలోని గ్రంథాలయములో దినపత్రికలు, వారపత్రికలు, తదితర సంచికలు సరిదైన సమయమునకు లభించడములేదు, ఒకరోజువి మరొకరోజు లేక రెండు రోజులకో వస్తున్నాయి. గ్రంథాలయములో విజ్ఞానము కొరకు చదవదగిన మంచి పుస్తకాలు ప్రదర్శనకు గ్రంథాలయ సంస్థ కర్తవ్యము. కాని ఈవాడు ఎన్నో విజ్ఞాన పత్రికలు వెలువడుచున్నవి. చాలాతక్కువ పత్రికలు మాత్రమే మా గ్రంథాలయ సంస్థవారు తెప్పిస్తున్నారు. కావున ప్రభుత్వము వారు శ్రద్ధహీనులై తగినన్ని మంచి పుస్తకాలు మా గ్రంథాలయానికి తెప్పించాలని కోరుతున్నాము. సరియైన సమయానికి పత్రికలు, పుస్తకాలు వచ్చేలా చూడాలని గ్రంథాలయం వారిని కోరుతున్నాము. గ్రంథాలయము కూడా చాలా శిథిలావస్థలోయున్నది. కావున ప్రభుత్వము వారు క్రొత్తగా గ్రంథాలయ నిర్మాణానికి పూనుకోవాలని కోరుతున్నాము.

నొంతరబోయిన దైవాధీనం
ముదిరాజ్
బస్వరాజు శ్రీహరిరావు
రామన్నపేట.

* * *

హోటల్ ధరలు

ఆర్యా,

కరీంనగర్ జిల్లాలో వేములవాడ పుణ్యక్షేత్రమేగాక పెద్ద వ్యాపార కేంద్రము. ఇక్కడి జనాభా 20 వేలు. ఇక్కడి హోటల్ ధరలు చాల ఎక్కువగా ఉన్నాయి. హోటల్ ధరలు తగ్గించామంటూ ప్రకటనలు చేశారు. కాని ఇంతవరకు తగ్గింపు లేదు, అత్యవసర పరిస్థితిలో నిత్యావసర వస్తువులధరలు తగ్గినాయి. కాని ఇక్కడి హోటల్‌ధరలుమాత్రం తగ్గలేదు. వెంటనే హోటల్‌రేట్లు తగ్గించాలని కోరుచున్నాము.

రఘు, జగన్,
శర్మ, భగవాన్.
వేములవాడ.

* * *

నిర్మల్‌లో టైపు పరీక్షా కేంద్రం

ఆర్యా,

మా నిర్మల్ పట్టణంలో చాలా మంది టైపు పరీక్షలకు కూర్చోవాలంటే వీజులు అతికష్టం మీద కట్టి పేరు వారికి మరీ ఈడు వెళ్ళి పరీక్షలకు హాజరు కావాలంటే చాలా ఇబ్బంది కలుగుతుంది సేవలం ఇది పేదవారికే సమస్యకాదుగా అదనపిల్లలకు కూడా ఇది ఇబ్బందిగా ఉంటుంది కనుక మా నిర్మల్ పట్టణానే ఈ పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతున్నాము.

భట్టు లక్ష్మణ్ రాజు
నిర్మల్

* * *

బౌద్ధనగర్‌లో ప్రభుత్వ స్కూలు అవశ్యకత

ఆర్యా,

బారాసిగూడా సమీపంలో ఉన్న బౌద్ధనగర్ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల ఒక్కటికూడా లేదు. ఉన్న పాఠశాలలన్నీ ప్రభుత్వం గుర్తింపుపొందనివే. వాటిల్లో చదువుతున్న పిల్లలు చేరేచోట చేరటానికి చాలా సమస్యల నెదుర్కొనవలసి వస్తున్నది, దూరంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చిదామంటే, చిన్నపిల్లలంతంత దూరాలు వెళ్ళలేకపోతున్నారు. కనుక, బౌద్ధనగర్ ప్రాంతవాసులు ఈ విషయములో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి, వెంటనే ఇక్కడ ఒక ప్రాథమిక పాఠశాల నెలకొల్పాలని విజ్ఞప్తిచేస్తున్నాము.

ఎం. ఎస్. జయరాం
బౌద్ధనగర్, తదితరులు.

లేఖలలో అభ్యర్థనలు

మా గ్రామంలోని మార్కెట్ బజారుకు కాలువరోడ్డు వేయించాలి. మదుగు కాలువలు పరిశుభ్రం చేయించాలి. కె. సత్యనారాయణ, దేవునికండి.

మా గ్రామంలో బస్సు షెల్టర్ నిర్మించాలి కె. రాములు, రాజంపేట.

మా పట్టణంలోని మంచినీటి బావులలో మురుగు నీళ్ళు చేరుతున్నాయి. [illegible]

[illegible] నుండి [illegible] కామ్ శ్రీహరి [illegible]

క్రీడాభూమి

జాతీయ బాస్కెట్‌బాల్‌లో రాష్ట్ర బాలురకు ఛాంపియన్‌షిప్

కొత్తగూడెం, జూన్ 7 (సమాచార్)

గతరాత్రి ఇక్కడి ముగిసిన నాలుగవ జాతీయ మినీబాయిస్ బాస్కెట్‌బాల్ పోటీలలో ఆంధ్ర ఏడేళ్ల జట్టు మొదటిసారిగా ఛాంపియన్‌షిప్‌సాధించింది. వారు హర్యానాను 43.39 పాయింట్లతో ఓడించారు.

జాతీయ బాలుర విభాగంలో మహారాష్ట్ర ఢిల్లీపరీను (65.63) మణిపూర్ విభాగంలో ఎంజాబ్ ఢిల్లీని (29-14) ఓడించి ఛాంపియన్‌షిప్ పొందాయి.

* * *

భారత హాకీజట్టు గెలుపు

పారిస్, జూన్ 7 (ఎ.పి.ఐ)

ప్రపంచ ఒలింపిక్ హాకీ క్రీడాకారుల నుండి ఎంపిక చేసిన ఒక జట్టులో విన్న ఇక్కడ జరిగిన హాకీలో భారత జట్టు 2-1 గోల్స్‌తో గెలిచింది.

ఒలింపిక్ పోటీలలో పాల్గొనే ముందు ఆటకు సిద్ధం కావడానికి వారు వెళ్ళేదు ఇట్లలో ఆడుతున్నారు.

* * *

నిర్విరామంగా 144 గంటల సడత

కాబూల్, జూన్ 7 (రాయిటర్)

భారతదేశానికి చెందిన హర్భజన్ సింగ్ అనే 28 ఏళ్ల యువకుడు అష్టవిసావోని జలాలాబాద్‌లో ఆగకుండా 144 గంటలపాటు నడిచినట్లు అధికార వార్తా సంస్థ "బఖ్తా" తెలియజేసింది.

* * *

దక్షిణ మండలానికి త్రోఫీ క్రికెట్ ఛాంపియన్‌షిప్

బెంగుళూరు, జూన్ 7 (సమాచార్)

అఖిలభారత అంతర్‌మండల మహిళా క్రికెట్ పోటీలో దక్షిణ మండలం జట్టు ఛాంపియన్‌షిపును గెలుచుకొన్నది. ఫైనల్ పోటీ ఆఖరి రోజున నిన్న దక్షిణమండలం జట్టు ఉత్తర మండలం జట్టుపై 52 పరుగుల తేడాతో గెలుపొందింది.

దక్షిణమండలం మొదటి ఇన్నింగ్స్‌లో 74 పరుగులుచేసి, రెండవ ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లకు 102 పరుగులవద్ద ఆట డిక్లేర్ చేసినది. ఉత్తర మండలం జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 40 పరుగులు, రెండవ ఇన్నింగ్స్‌లో 84 పరుగులు చేసినది.

* * *

నిజాం ఫుట్‌బాల్‌లో సిటీ కాలేజ్ బోర్డ్‌బాయ్స్ గెలుపు

హైదరాబాద్, జూన్ 7 (సమాచార్)

నిజాంగోలుకప్ ఫుట్‌బాల్ పోటీలలో సిటీకాలేజ్ బోర్డ్‌బాయ్స్ (సీనియర్) జట్టు నేడు నిజాంపేట్ రైల్వే స్పోర్ట్స్ క్లబ్‌ను 3.1 గోల్స్‌లో ఓడించింది.

సిటీ కాలేజి జట్టు ఎజాజ్ ఖాన్ రెండు గోల్స్ హమీద్ ఒక గోల్ సాధించగా, రైల్వే జట్టులో షేక్ అహమద్ గోల్ చేశాడు.

రామకృష్ణ స్టుడియో

(1వ పేజీ తరువాయి)

గొరవాన్నిచ్చారని ఈ ఆస్థాయి తమ ప్రేమను పెంచిన ఆప్యాయకరమైనస్మృతిగా ఉండుమంటూనని అన్నారు. ఈ రామకృష్ణా స్టూడియో నిర్వహిస్తూంగా, క

చైనా-ఈజిప్టు వాణిజ్య ఒప్పందం

కైరో, జూన్ 7 (ఎ. ఎస్. పి)

ఈ ఏడాది 6 కోట్ల పౌండ్ల విలువ వరకు వాణిజ్యానికి ఈజిప్టు, చైనాలు చేరాక ఒప్పందం కుదుర్చుకున్నాయి

ఈ ఒప్పందం క్రింద చైనా ఆహార ధాన్యాలు, వస్త్రాలు, రసాయనిక ఉత్పత్తులు, లోహాలు, యంత్రాలను, ఈజిప్టు ప్రత్తి, నియ్యం, పాస్ఫేట్లు, నూనెలు, ఉక్కు ఎలకలను వరవరా చేస్తాయి.

భారీ ఫలకాల ఫ్యాక్టరీ దశాబ్ద్యుత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం, జూన్ 7

కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలో గల భారత భారీ ఫలకాలు పాత్రల కర్మాగారం దశాబ్ది ఉత్సవం ఈ నెల 25న జేడీన జరుగుతుంది. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఉత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తారు. 25వ తేదీనాటికి కర్మాగారాన్ని స్థాపించి సరిగా పదేళ్ళు నిండుతాయి.

రక్షణ కోరుతూ లండన్‌లో ఆసియన్ల ప్రదర్శనలు

లండన్, జూన్ 7 (రాయిటర్)

శ్వేతజాతీయుల మూక ఒక నీగ్రో యువకుని హతమార్చడంతో లండన్‌లోని రెండు జిల్లాలలో జాతివిద్వేష తర్జనలు చెలరేగాయి

ఆసియన్లు నివసించే ప్రాంతాలలో రక్షణకోసం సమాజ్యందాలు ఏర్పాటుచేసినట్లు ఆసియన్ ప్రజల సంస్థ నిన్న రాత్రి ఒక ప్రకటన చేయడంతో ఉద్రిక్తత పెరిగింది.

వెస్ట్ లండన్ జిల్లాలో గత శుక్రవారం నాడు 18 సంవత్సరాల నీగ్రో యువకుడు గురేష్ దగ్గర్‌ను శ్వేతజాతీయులు హతమార్చిన ప్రాంతంలో ఆసియన్ బృంద మొకటి నిన్న ఇద్దరు శ్వేతజాతీయులపై దాడి చేసినట్లు పోలీసులు చెప్పారు.

ఒక శ్వేతజాతీయుని పొడిచారు. మరొకనిని కొట్టారు. ఇద్దరూ అస్పత్రిలో ఉన్నారు

తూర్పులండన్ ప్రాంతంలో పార్కింగ్‌లో పోలీసులు మరో సంఘటన పందర్భంగా ఐదుగురు ఆసియన్లను, ఇద్దరు శ్వేతజాతీయులను అరెస్టు చేశారు.

దగ్గర్ హత్యకు తీవ్రవిరవన తెలుపుతూ ఆసియన్లకు సంపూర్ణ భద్రతకల్పించాలని కోరుతూ 600 మంది ఆసియన్లు పోలీసు ప్రధాన కార్యాలయానికి ఊరేగింపుగా వెళ్లారు.

నిర్వరంలో ఉంచిన ఆసియన్ యువకులను విడుదలచేసేదాకా పోలీసు పోలీసు స్టేషన్‌కు ఎదురుగా పేవ్‌మెంటుమీద ధర్నా చేశారు.

ప్రదర్శనకారులకూ పోలీసులకూ జరిగిన ఘర్షణలో ఒక పోలీసు జవాను గాయపడ్డాడు. ఒక ఆసియన్ యువకుని అరెస్టుచేశారు. కాని ఏ నేరమూ అతనిపై మోపలేదు.

ఆదిలాబాదులో ఖరీఫ్ పథకం ప్రచారోద్యమం

ఆదిలాబాద్, జూన్ 7

జిల్లాలో ఖరీఫ్ ప్రణాళిక ప్రకారం అనుకొన్న మేరకు అధికోత్పత్తి సాధించడానికిగాను వ్యవసాయదారులు ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదిలాబాద్ జిల్లాకలెక్టర్ శ్రీ కె. పి. మిశ్రా ఇక్కడి వ్యవసాయదారుల సమావేశంలో ఉద్బోధించారు.

రైతులకు కేవలం విత్తనాలు సరఫరా చేయడమే కాకుండా జిల్లాలో అధిక ఉత్పత్తి సాధించడానికిగాను రైతులకు కావలసిన సహాయం అందజేయాలని ఆయన సూచించారు.

వోటిపెడ్ ప్రాంతంలో ఐదెకరాలలోపు గల రైతులను నమ్మకాలు రైతులుగా పరిగణించాలని సమిష్టి వ్యవసాయం పొందేటట్లు తగిన సహకారం అందజేయాలని ఆయన అన్నారు. ఆసిఫాబాద్, వంకిడి, పెద్దూర్, చిన్నూరు సమితులలో ప్రతి సమితిలోను మరో నది వ్యవసాయ ప్రదర్శన క్షేత్రాలు ఏర్పాటుచేసే అవకాశం ఉన్నదని ఆయన అన్నారు.

జిల్లాలో ఎరువులు తదితర వ్యవసాయ పరికరాలు కల్పించే విధానాలవల్ల ఆయన వంత్య పని ప్రకటించారు. ఇంతవరకు రైతులకు యాభై శాతం ఎరువుల సంపిణీ జరిగినదని ఆయన తెలిపారు.

వ్యవసాయశాఖ డిప్యూటీడైరెక్టర్ శ్రీ ఎ. రామమోహనరావు జిల్లా ఖరీఫ్ ప్రణాళిక వివరాలను తెలియచేశారు.

షెడ్యూల్డ్ తెగలబిలు సత్వర ఆమోదాని కై ప్రధానికి విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 7

షెడ్యూల్డు కులాలు, షెడ్యూలు తెగల (ప్రాంతీయ పరిమితుల రద్దు) బిల్లు పరిశీలన వాయిదా వేయకుండా ఈ సారి పార్లమెంటు సమావేశాల్లో ఆమోదించేటట్లు జాడాలని తెలంగాణా లంబాడాల ప్రతినిధివర్గం ప్రధాని ఇందిరాగాంధీకి విజ్ఞప్తి చేసింది.

ఢిల్లీలో ప్రధానికి సమర్పించిన మెమొరాండంలో ఈ బిల్లునట్ల హర్షం ప్రకటించారు. శ్రీ రవీంద్ర నాయక్ శ్రీ జి. స్వామి ఈ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు.

కొలేరు సరస్సు అభివృద్ధి పథకాలు

ముఖ్య మంత్రి ప్రారంభోత్సవం

హైదరాబాద్, జూన్ 7

ముఖ్య మంత్రి శ్రీ జె. వెంగళరావు, గతగురువారం కాళ్లకొద్దు-పిరిపల్లి లలో కొలేరు సరస్సు అభివృద్ధి పథకాలకు ప్రారంభోత్సవం చేస్తూ, ఇక్కడి నివాసితులకు వ్యవసాయం ఒక్కటే అభివృద్ధికి పరిపోదని అందువల్ల ఎత్తిపోతగోదావరి, కృష్ణా రెండు జిల్లాలలోని 200 చెరువులలో త్రవ్వడం ద్వారా వాతులు, చేపల పెంపకాన్ని అభివృద్ధి పరచాలని అన్నారు మధ్య దళారీలను తొలగించడానికి వీలుగా ఈ ప్రాంతంలో నీటి గిడ్డంకి కేంద్రాలను ఏర్పాటుచేసి మార్కెటింగ్ ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలని ఆయన సూచించారు.

తుమ్మవాగం ఫ్యాక్టరీకి త్వరలో ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం, జూన్ 7

ఇక్కడ నిర్మాణంలో ఉన్న తుమ్మవాగం కర్మాగారానికి వచ్చే నవంబరు 14 ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రారంభోత్సవం చేస్తారు.

బొదర్ హార్బర్ కూడా అదేరోజున అనే ప్రారంభోత్సవం చేస్తారు.

బూముల బినామీ లావాదేవీల రద్దుకు వ్యవసాయకూలీల అభ్యర్థన

ఖమ్మం, జూన్ 7 (సమాచార్)

అన్నిరకాల బినామీ భూములలావాదేవీలను రద్దుచేయాలని నిన్న సమాప్తమైన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మికుల సంఘం సదస్సుకొండ వారిక మహాసభ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది.

రాష్ట్రంలోని భూస్వాములు భూమిపంపకరణలను ధ్వంసంచేయడానికి పెద్దఎత్తున భూముల బినామీ లావాదేవీలు చేస్తున్నారని ఈ మహాసభ ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

రాష్ట్రంలోని వ్యవసాయకార్మికుల కనీసవేతనాలను కేరళ, త్రిపురబెంగాల్ పంజాబ్, హర్యానాలలో పున్నట్లుగా ఆంధ్రలో హామీచేయాలని ఈ మహాసభ కోరింది.

కాంగ్రెస్ సి.పి.ఐల మధ్య పెరుగుతున్న సమైక్యానికి ఈ మహాసభ హర్షం ప్రకటిస్తూ అలాటి సమైక్యతవల్లనే ప్రభుత్వం ఉద్దేశించిన తీవ్రమైన పాంధికార్థికమైన హక్కులను తీసుకోవడానికి గ్రామీణ ప్రజలను సమీకరించడం సాధ్యమని ఈ మహాసభ సూచించింది.

చెట్టుపన్ను పంచాయతీకి చెల్లింపు

వినుకొండ, జూన్ 7

మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి తాలూకా గుమ్మడంగ్రామ పరిధాయతీ పరిధిలోని పొరంబోకు భూములలోఉన్న తుంగచెట్లకు కట్టుగీతకై అద్దాకారీలకు కంట్రాక్టర్లు చెల్లించే పన్ను మొగ్రామ పంచాయతీ పట్టంక్రింద గుమ్మడంగ్రామ పంచాయతీనిధికి చెల్లించాలని జిల్లాకలెక్టర్ శ్రీ కాశీపాండ్యన్ ఈనెల రెండవ తేదీన జిల్లాఅధికారి సూచించిందని ఉత్తర్వు జారీచేశారని గ్రామ సర్పంచ్ శ్రీ ఎం. అయిరాములు తెలియచేశారు.

టెంపోవాన్, బస్సు ఢీకొనగా నలుగురు సన్యాసినుల మృతి

కోడికోడ్, జూన్ 7 (సమాచార్)

కన్నూర్ జిల్లాలో పెలిచిరిపెనబ్ రోడ్‌లో ఒక టెంపోవాన్‌ను ఎదురుగా వస్తున్న క్రైస్తవేతర బస్సు ఢీకొనగా టెంపోవాన్‌లోని నలుగురు క్రైస్తవ సన్యాసినులు మరణించారు. మరో 11 మంది సన్యాసినులు గాయపడ్డారు.

టెంపోవాన్‌ను డ్రైవ్ చేసిన సిస్టర్ మరియమ్మకు స్వల్ప గాయాలయ్యాయి.

గాయపడినవారిని అస్పత్రిలో చేర్చారు

సమర్ సేన్ కలకత్తా రాక

కలకత్తా, జూన్ 7 (సమాచార్)

బంగ్లాదేశ్‌లో భారత హైకమిషనర్ శ్రీ సమర్ సేన్ నిన్న కలకత్తా నుంచి ఢాకా వచ్చారు.

కాగా ఈవారం ఢిల్లీ సందర్శించగలనని ఆయన చెప్పారు.

పొలం పనులు

ఖరీఫ్ పరిపాటు సకాలంలో జరగటానికి వీలుగా వీటి వసతిపున్నచోట్ల చెరువుల క్రింద, కాపుల క్రింద ముందుగా నారుమళ్ళు పోసుకోవటం మంచిది. ఎక్కువమంది రైతులకు ఉపయోగార్థం వీలైనచోట్ల సామూహిక పరిపాటుమళ్లను పోస్తే ఎక్కువ విస్తీర్ణంలో నాట్లు సకాలంలో జరగటానికి వీలౌతుంది. ఆయా ప్రాంతాలకు అనువైన అధిక దిగుబడి రకాన్ని, ఎక్కువమంది రైతులకు లాభపాటిగావుండే రకాన్ని ఎన్నికచేసి ఎక్కువ విస్తీర్ణంలో నారుమళ్ళు పోసి నారు తయారు చేసినట్లయితే ముందుగా నారుమళ్ళు పోసి నారు తయారు చేసుకోవడానికి వీలులేని రైతులకు యిబ్బంది లేకుండా ఈనాడువారికి సకాలంలో అంది, నాట్లుకూడ సకాలంలో జరగటానికి వీలౌతుంది. ఈ విధంగా సామూహిక పరిపాటుమళ్ళను పోయటంవల్ల ఒకే రకాన్ని ఆయా ప్రాంతాలలో ఎక్కువవి స్తీర్ణంలో పండించటానికి అనువుగాకూడా వుంటుంది. ఈ నారుమళ్ళలో చీడపీడలను తక్కువ ఖర్చులో సమర్థవంతంగా అరికట్టవచ్చు కూడ.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతాలకు ఈ సంవత్సరం 'ఖరీఫ్' పంటలకుగాను జులై నెల పదిహేను లారీ బుస కాలువల్లో నీరు వదలటం జరుగుతుంది. తుంగభద్ర ప్రాజెక్టు నుండి పవర్ కెనాల్‌కు మరియు దిగువ కాలువకు ఈనెల పదకొండవతేదీన నీరు వదలటం జరుగుతుంది.

వేరిక భూములలో జొన్న, ఆముదం పెర్లను మిశ్రమ పైర్లుగా వేయటం లాభదాయకంగా వుంటుంది. ప్రతి ఎనిమిది వరుసల ఆముదం తరువాత, ఐదు వరుసల జొన్న చొప్పున వేయాలి. ఆముదం వైపున వరుసల మధ్య కొంటె పెంటీమీటర్లు, వరుసల మొక్కల మధ్య పదిహేను సెంటీమీటర్లు వుండేటట్లుగాను, జొన్న వైపున వరుసల మధ్య నలభై ఐదు సెంటీమీటర్లు వుండేటట్లుగాను ఉపయోగించాలి. ఈ పద్ధతిలో వేయటానికి హెక్టారుకు పది కిలోల ఆముదం విత్తనం ఐదుకిలోల జొన్నవిత్తనం అవసరం అవుతాయి.

అడ్వాన్సు పన్ను చెల్లించేవారు గమనించండి

డిసెంబరు 31 నాడు లేదా అంతకుముందు అకౌంటింగ్ సంవత్సరం మగిసే మార్చాలనుండి మీ మొత్తం ఆదాయంలో 75% లేదా అంతకు మించి మీకు లభిస్తూ ఉన్నట్లయితే

అడ్వాన్సు పన్ను మొదటి వాయిదా చెల్లింపుకు ఆఖరు తేదీ జూన్ 15

ఆదాయంపన్ను అధికారి లోగినట్లు లేదా నిబంధనల ప్రకారం ఫారమ్ నం. 29లో మీరు తెలిపిన అంచనా ఆధారంగా అడ్వాన్సు పన్ను వాయిదా చెల్లించండి. త్వరపడండి.

గడువు లోపల అడ్వాన్సు పన్ను చెల్లించకపోతే శిక్షకు గురవుతారు.

పన్ను చటాలను స్వచ్ఛందంగా పాటించడం ప్రతి పౌరుని కర్తవ్యం.
సలహా సహాయాలకు పేరిని సంప్రదించండి:
మీ ఆదాయం పన్ను అధికారి లేదా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్

జారీ చేసినవారు:

డైరక్టర్ ఆఫ్ ఇన్స్పెక్షన్

(పబ్లికేషన్స్ & పబ్లిక్ రిలేషన్స్) ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్, మయూర్ భవన్: న్యూఢిల్లీ.

DAVP: 76/121

డాక్టరు అంబేడ్కర్ కళాశాల

చిక్కడపల్లి హైదరాబాదు (500044)

B.A., B.Com. మరియు Intermediate కోర్సులలో ఇంగ్లీషు, తెలుగు బోధనా భాషలుగా ఈ విశ్వ గ్రూపులో ప్రవేశమునకు దరఖాస్తు ఫారములు కాలేజి ఆఫీసులో లభించును.

B.A.:—Political Science, Public Administration మరియు Economics
B.Com.:—Advanced Accounts మరియు Auditing (Special Subjects)
Intermediate:—(1) Biological Sciences మరియు Physical Sciences
(2) Civics, Economics మరియు Commerce

మొదటి సంవత్సరము డిగ్రీ కోర్సులలో ప్రవేశ పరీక్షకు దరఖాస్తు ఫారములు రూ 2 లకు కాలేజి ఆఫీసులో 11-6-1976 వరకు లభించును.

ఇంటర్మీడియటు మొదటి సంవత్సరములో ప్రవేశమునకు ఆఖరు తేది 26-6-76.

